# Railway Recruitment Board

## Assistant Loco Pilot & Technician Exam

### Model Grand Test

**మొత్తం మార్కులు: 100** | **సమయం: 90 నిమిషాలు**

**గమనిక:** ప్రతి తప్పు సమాధానానికి $\frac{1}{3}$ మార్కుల చొప్పున తగ్గిస్తారు.

**1.** ఓమ్ నియమం (Ohm's Law) కిందివాటిలో దేనికి వర్తించదు?

ఎ) DC సర్క్యూట్ బి) AC సర్క్యూట్ సి) సెమీకండక్టర్ డి) ఏదీకాదు

**2.** మానవ శరీరం యొక్క రెసిస్టెన్స్ ఎంత?

ఎ) 5 Ω బి) 25 Ω సి) 250 Ω డి) 1000 Ω

**3.** తయారైన రంధ్రాలను పెద్దవిగా చేసే పద్ధతిని ఏమంటారు?

ఎ) రీమింగ్ బి) కౌంటర్ సింకింగ్ సి) బోరింగ్ డి) డ్రిల్లింగ్

**4.** 100 W పవర్, 200 ఓల్ట్‌ల సప్లై గల బల్బు రెసిస్టెన్స్ ఎంత ఉంటుంది?

ఎ) 200 Ω బి) 100 Ω సి) 400 Ω డి) 50 Ω

**5.** స్టీల్‌పై జింక్ పూత పూయడాన్ని ఏమంటారు?

ఎ) ఆనోడైజింగ్ బి) గాల్వనైజింగ్ సి) సైనేడైజింగ్ డి) కార్బరైజింగ్

**6.** ట్రాన్స్‌ఫార్మర్‌లో బ్రీథర్ (Breather) ఉపయోగం ఏమిటి?

ఎ) పొడిగాలిని అందించడం బి) చల్లబరచడం

సి) తడిగాలిని అందించడం డి) ఏదీకాదు

**7.** స్వచ్ఛమైన స్వేదన జలం (డిస్టిల్డ్ వాటర్) స్వభావం

ఎ) విద్యుత్ అవాహకం బి) వేడిగా ఉన్నప్పుడు విద్యత్ నిరోధం

సి) విద్యుత్ వాహకం డి) పైవేవీకావు

**8.** స్క్విరల్ కేజ్ (Squirrel cage) ఇండక్షన్ మోటార్‌లో ఎన్ని స్లిప్ రింగులు ఉంటాయి?

ఎ) 4 బి) 0 సి) 2 డి) 1

**9.** యాంత్రిక శక్తిని విద్యుత్ శక్తిగా మార్చేది ఏది?

ఎ) డైనమో బి) బ్యాటరీ సి) ట్రాన్స్‌ఫార్మర్ డి) సీలింగ్ ఫ్యాన్

**10.** ఇత్తడి అనేది వేటి మిశ్రమం?

ఎ) కాపర్, జింక్ బి) కాపర్, టిన్ సి) కాపర్, టిన్, లెడ్ డి) కాపర్, ఇనుము

**11.** స్క్రూజాక్ (Screw Jack) పై ఉండే మరలను ఏమంటారు?

ఎ) 'V' మరలు బి) సెమీ సర్క్యులర్ మరలు

సి) చతురస్ర మరలు డి) వృత్తాకార మరలు

**12.** అర్ధవృత్తాకార ఆకారంలో ఉండే 'కీ' (Key) ఏది?

ఎ) సంక్ కీ　బి) ఫీదర్ కీ　సి) ఉడ్ రఫ్ కీ　డి) శాడల్ కీ

**13.** LED అంటే

ఎ) లైట్ ఎమిటింగ్ డయోడ్　బి) లో ఎనర్జీ డయోడ్

సి) లైట్ ఎమర్జెన్సీ డయోడ్　డి) ఏదీకాదు

**14.** SWG అంటే

ఎ) స్టాండర్డ్ వైర్‌గేజ్　బి) సింపుల్ వైర్‌గేజ్

సి) సూపర్ వైర్‌గేజ్　డి) స్నాప్ వైర్‌గేజ్

**15.** ఆర్క్ వెల్డింగ్‌కు ఉపయోగించే ఎలక్ట్రిక్ సప్లై ఏది?

ఎ) AC & DC　బి) AC　సి) DC　డి) ఏదీకాదు

**16.** డొమెస్టిక్ మిక్సీలో ఉపయోగించే మోటార్ ఏది?

ఎ) కెపాసిటర్ మోటార్　బి) షేడెడ్ పోల్ మోటార్

సి) యూనివర్సల్ మోటార్　డి) సింక్రోనస్ మోటార్

**17.** ఎలక్ట్రిక్ బల్బులోని ఫిలమెంట్‌ను దేనితో తయారు చేస్తారు?

ఎ) స్టీలు　బి) కాపర్　సి) టంగ్‌స్టన్　డి) కార్బన్

**18.** విమానాల్లో ఏ రకానికి చెందిన బ్యాటరీలను ఉపయోగిస్తారు?

ఎ) నికెల్-ఐరన్ బ్యాటరీ　బి) లెడ్-యాసిడ్ బ్యాటరీ

సి) సిల్వర్ ఆక్సైడ్ బ్యాటరీ　డి) జింక్ కార్బన్ బ్యాటరీ

**19.** ఆటోమొబైల్ బ్యాటరీలను చార్జింగ్ చేయడానికి ఉపయోగించే జనరేటర్ ఏది?

ఎ) షంట్ జనరేటర్　బి) సిరీస్ జనరేటర్

సి) లాంగ్ షంట్ కాంపౌండ్ జనరేటర్　డి) క్యుములేటివ్ కాంపౌండ్ జనరేటర్

**20.** లేథ్ మిషన్‌ను ఏ లోహంతో తయారు చేస్తారు?

ఎ) స్టీల్　బి) కార్బన్　సి) పోత ఇనుము　డి) కాపర్

**21.** రంధ్రాల్లో మరలు కోయడానికి దేన్ని ఉపయోగిస్తారు?

ఎ) డై　బి) రీమర్　సి) టాప్ (Tap)　డి) ట్రామెల్

**22.** స్టీల్‌ను వేడిచేసి గాలిలో చల్లార్చే పద్ధతిని ఏమంటారు?

ఎ) ఎనిలింగ్　బి) నార్మలైజింగ్　సి) క్వెంచింగ్　డి) హార్డ్‌నింగ్

**23.** రేడియేటర్ (Radiator) పైపులను దేనితో తయారు చేస్తారు?

ఎ) ఇత్తడి　బి) స్టీల్　సి) ఇనుము　డి) తగరం

**24.** పిస్టన్, కనెక్టింగ్ రాడ్‌ను కలిపి ఉంచే 'పిన్' ఏది?

ఎ) గజన్ పిన్　బి) క్రాన్క్ పిన్　సి) రోల్డ్ పిన్　డి) ఉడ్ రఫ్ పిన్

**25.** 6 సిలిండర్స్ ఇంజిన్ ఫైరింగ్ ఆర్డర్

ఎ) 1-2-3-4-6-5 బి) 6-5-4-3-2-1

సి) 1-5-3-6-2-4 డి) 1-6-4-2-3-5

**26.** డ్రిల్ మిషన్‌లో ఉపయోగించే మెకానిజమ్ ఏది?

ఎ) కామ్ మెకానిజం బి) క్విక్ రిటర్న్ మెకానిజం

సి) రాక్ & పినియన్ మెకానిజం డి) పైవేవీకావు

**27.** డ్రిల్ బిట్ పాయింట్ కోణం ఎంత?

ఎ) 55° బి) 29° సి) 118° డి) 90°

**28.** పెద్ద వృత్తాలను గీయడానికి ఉపయోగించే పరికరం ఏది?

ఎ) స్క్రాపర్ బి) బెవెల్ ప్రొట్రాక్టర్ సి) రీమర్ డి) ట్రామెల్

**29.** ఎలక్ట్రికల్ ఎనర్జీకి ప్రమాణాలు

ఎ) ఓల్ట్ బి) ఆంపియర్ సి) కిలోవాట్ అవర్ డి) వాట్

**30.** 2-స్ట్రోక్ పెట్రోల్ ఇంజిన్‌లో ఎన్ని పోర్ట్‌లు ఉంటాయి?

ఎ) 2 బి) 3 సి) 4 డి) 0

**31.** ఎక్స్‌టర్నల్ కంబషన్ ఇంజిన్(E.C. Engine) కు ఉదాహరణ

ఎ) పెట్రోల్ ఇంజిన్ బి) డీజిల్ ఇంజిన్ సి) గ్యాస్ ఇంజిన్ డి) స్టీమ్ ఇంజిన్

**32.** రైలు పట్టాలను ఏ లోహంతో తయారుచేస్తారు?

ఎ) ఇనుము బి) రాగి, ఇనుము

సి) మీడియం కార్బన్ స్టీలు డి) మైల్డ్ స్టీలు

**33.** కిందివాటిలో పెట్రోల్ ఇంజిన్‌కు సంబంధించి సరికానిది ఏది?

ఎ) స్పార్క్‌ప్లగ్ బి) కార్బొనేటర్ సి) ఇంజెక్టర్ డి) పైవన్నీ

**34.** సాధారణంగా ఆక్సిజన్ సిలిండర్లు ఏ రంగులో ఉంటాయి?

ఎ) ఎరుపు బి) నలుపు సి) ఆకుపచ్చ డి) పసుపు

**35.** TIG వెల్డింగ్ దేనికి ఉదాహరణ?

ఎ) గ్యాస్ వెల్డింగ్ బి) ఆర్క్ వెల్డింగ్ సి) థర్మిట్ వెల్డింగ్ డి) రెసిస్టెన్స్ వెల్డింగ్

**36.** ట్రైయక్ ఏ రకమైన డివైస్?

ఎ) యూని డైరెక్షనల్ బి) బై డైరెక్షనల్ సి) ఎ, బి డి) ఏదీకాదు

**37.** FET యొక్క ముఖ్యమైన స్వభావం ఏమిటి?

ఎ) డ్రైన్ రెసిస్టెన్స్ బి) ట్రాన్స్ కండెక్టన్స్

సి) ఆంప్లిఫికేషన్ ఫ్యాక్టర్ డి) పైవన్నీ



www.eenadupratibha.net www.eenadupratibha.net

**38.** బ్రిడ్జి రెక్టిఫయర్‌లో ఎన్ని డయోడ్లను ఉపయోగిస్తారు?

ఎ) 4 బి) 6 సి) 2 డి) 1

**39.** సెంటర్ ట్యాప్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఉపయోగించే రెక్టిఫయర్‌లో ఎన్ని డయోడ్లను ఉపయోగిస్తారు?

ఎ) 1 బి) 2 సి) 4 డి) 6

**40.** రివర్స్ బ్రేక్‌డౌన్ డయోడ్‌ను ఏమని పిలుస్తారు?

ఎ) జీనార్ డయోడ్ బి) అవలాంచ్ డయోడ్

సి) రెక్టిఫయర్ డయోడ్ డి) ఎ, బి

**41.** ఒక ప్యూర్ సెమీకండక్టర్‌లో ఫ్రీ ఎలక్ట్రాన్ల సంఖ్య, హోల్‌ల సంఖ్య కంటే

ఎ) ఎక్కువ బి) తక్కువ సి) సమానం డి) ఏదీకాదు

**42.** ఇన్సులేటర్లలో కండక్షన్ బాండ్, వేలన్సీ బాండ్‌ల మధ్య దూరాలు ఎంత కంటే ఎక్కువ ఉంటాయి?

ఎ) 1 eV బి) 2 eV సి) 3 eV డి) 5 eV

**43.** సెమీకండక్టర్ కండెక్టివిటీని పెంచడానికి కలిపే ట్రైవేలెంట్ ఇంప్యూరిటీని ఏమంటారు?

ఎ) యాక్సెప్టర్ బి) డోనర్ సి) ఇంట్రిన్సిక్ డి) ఎక్సెంట్రిక్

**44.** అత్యధికంగా ఉపయోగించే సెమీకండక్టర్ ఏది?

ఎ) జెర్మేనియం బి) సిలికాన్ సి) తగరం డి) సీసం

**45.** చివరి కక్ష్యలోని ఎలక్ట్రాన్లను ఏమంటారు?

ఎ) వేలన్సీ ఎలక్ట్రాన్లు బి) బాండెడ్ ఎలక్ట్రాన్లు

సి) ఫ్రీ ఎలక్ట్రాన్లు డి) ఎక్సైటెడ్ ఎలక్ట్రాన్లు

**46.** స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్ దేన్ని పెంచుతుంది?

ఎ) పవర్ బి) కరెంట్ సి) ఓల్టేజ్ డి) శక్తి

**47.** రెసిస్టెన్స్‌ను కొలవడానికి ఉపయోగించే పరికరం ఏది?

ఎ) వాట్ మీటర్ బి) ఓల్ట్ మీటర్ సి) అమ్మీటర్ డి) ఓమ్ మీటర్

**48.** మూవింగ్ ఐరన్ ఇన్‌స్ట్రుమెంట్‌ను ఏ పవర్ సప్లయ్ వద్ద ఉపయోగిస్తారు?

ఎ) కేవలం D.C. బి) కేవలం A.C సి) A.C. & D.C. డి) ఏదీకాదు

**49.** NAND, NOR గేట్లను ఏమంటారు?

ఎ) బేసిక్ గేట్లు బి) లాజిక్ గేట్లు

సి) యూనివర్సల్ గేట్లు డి) కంట్రోల్డ్ గేట్లు

**50.** ట్రాన్సిస్టర్ ఏవిధంగా పని చేస్తుంది?

ఎ) ఆసిలేటర్ బి) ఆంప్లిఫయర్ సి) మాడ్యులేటర్ డి) రెక్టిఫయర్

**51.** మన చెవి వినగలిగే పౌనఃపున్య అవధి ఎంత?

ఎ) 20 Hz to 20 MHz బి) 2 MHz to 2 KHz

సి) 20 Hz to 20 KHz డి) 2 Hz to 20 Hz

**52.** STUDENTను TNEDUTSగా రాస్తే SOURCESను ఏవిధంగా రాస్తారు?

ఎ) SECRUOS బి) SCEROUS
సి) SECOURS డి) SECROUS

**53.** ఒకవేళ Z = 52, ACT = 48 అయితే BAT విలువ ఎంత?

ఎ) 39 బి) 41 సి) 44 డి) 46

**54.** కుక్క : రేబిస్ : : దోమ :

ఎ) జ్వరం బి) మలేరియా సి) ప్లేగు డి) చావు

**55.** కిందివాటిలో భిన్నమైంది ఏది?

ఎ) 6 : 15 బి) 14 : 45 సి) 4 : 10 డి) 8 : 20

**56.** - aa - baa - ab - a

ఎ) aabb బి) abbb సి) bbaa డి) abab

**57.** రాము ఉత్తరం వైపు 3 కి.మీ. నడిచి, పడమర దిక్కుకు తిరిగి 2 కి.మీ. నడిచాడు. తర్వాత ఉత్తరం దిక్కుకు తిరిగి 1 కి.మీ. నడిచాడు. చివరగా తూర్పు వైపు తిరిగి 5 కి.మీ. నడిచాడు. అయితే అతడు బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఉన్నాడు?

ఎ) 5 కి.మీ. బి) 3 కి.మీ. సి) 4 కి.మీ. డి) 6 కి.మీ.

**58.** ఆగస్టు 15, 1947 ఏ రోజు?

ఎ) శనివారం బి) శుక్రవారం సి) ఆదివారం డి) సోమవారం

**59.** ఒక వృద్ధుడిని చూపిస్తూ అనిల్ 'అతడి కుమారుడు, నా కుమారుడికి చిన్నాన్న' అని చెప్పాడు. అయితే ఆ వృద్ధుడు అనిల్‌కు ఏమవుతాడు?

ఎ) తాత బి) సోదరుడు సి) చిన్నాన్న డి) తండ్రి

**60.** 23, 46, 138, 552, ?

ఎ) 2700 బి) 2760 సి) 2750 డి) 2770

**61.** ఒకవేళ $6 \times 8 \times 4 \times 7 = 20$

$12 \times 11 \times 13 \times 6 = 54$ అయితే $18 \times 6 \times 5 \times 9 = ?$

ఎ) 72 బి) 69 సి) 63 డి) 36

**62.** మూడు గంటలు వరుసగా 9, 12, 15 నిమిషాల వ్యవధిలో మోగుతాయి. అయితే ఈ మూడు గంటలు 8 గంటలకు ఒకేసారి మోగితే, అవి తిరిగే ఒకేసారి ఎన్ని గంటలకు మోగుతాయి?

ఎ) 8 : 45 AM బి) 10 : 30 AM సి) 11 : 00 AM డి) 1 : 30 AM

**63.** $\frac{5}{4}, \frac{10}{8}, \frac{15}{16}$ ల గ.సా.భా. ఎంత?

ఎ) $\frac{5}{4}$ బి) $\frac{10}{8}$ సి) $\frac{15}{16}$ డి) $\frac{5}{16}$

**64.** ఒక తొట్టిని రెండు పంపులు వరసగా 6, 8 నిమిషాల్లో నింపగలవు. మూడో పంపు ఆ తొట్టిని 4 నిమిషాల్లో ఖాళీ చేయగలదు. అయితే ఆ మూడు పంపులను ఒకేసారి తెరిస్తే తొట్టి ఎంత కాలంలో నిండుతుంది?

ఎ) 24 నిమిషాలు బి) 36 నిమిషాలు సి) 60 నిమిషాలు డి) 30 నిమిషాలు

**65.** వినయ్ రూ. 50,000 పెట్టుబడితో ఒక వ్యాపారాన్ని ప్రారంభించాడు. ఆరు నెలల తర్వాత రాజు రూ. 80,000 పెట్టుబడితో వినయ్‌తో కలిసి వ్యాపారంలో చేరాడు. 3 సంవత్సరాల తర్వాత వారి లాభం రూ. 24,500 అయితే వినయ్ వాటా ఎంత?

ఎ) రూ. 14,000 బి) రూ. 9,423 సి) రూ. 10,250 డి) రూ. 10,500

**66.** గంటకు 135 కి.మీ. వేగంతో ప్రయాణించే రైలు, ఒక టెలిగ్రాఫ్ స్తంభాన్ని '6' సెకన్లలో దాటితే ఆ రైలు పొడవెంత?

ఎ) 275 మీ. బి) 112.5 మీ. సి) 225 మీ. డి) 162 మీ.

**67.** ఒక కిరాణా వ్యాపారి 1 కిలోరాయికి బదులుగా 800 గ్రాముల తప్పుడు తూకాన్ని ఉపయోగిస్తూ సరుకులను కొన్నధరకే అమ్మడం వల్ల అతడికి ఎంత శాతం లాభం వస్తుంది?

ఎ) $12\frac{1}{2}$ % బి) 25 % సి) 8 % డి) $26\frac{2}{3}$ %

**68.** $\sqrt{10+\sqrt{25+\sqrt{121}}} = ?$

ఎ) $(2)^2$ బి) $(9)^2$ సి) $(16)^2$ డి) $(4)^2$

**69.** రెండు చతురస్ర వైశాల్యాల నిష్పత్తి 225 : 256 అయితే వాటి చుట్టుకొలతల నిష్పత్తి ఎంత?

ఎ) 225 : 256 బి) 256 : 225 సి) 15 : 16 డి) 16 : 15

**70.** రూ. 391 లను A, B, Cలు $\frac{1}{2} : \frac{2}{3} : \frac{3}{4}$ నిష్పత్తిలో పంచుకుంటే "C" వాటా ఎంత?

ఎ) రూ. 153 బి) రూ. 102 సి) రూ. 136 డి) రూ. 140

**71.** ఒక పరీక్షలో 60 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు, 60 మంది విద్యార్థులు తప్పారు. అయితే తరగతిలోని మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత?

ఎ) 145 బి) 150 సి) 155 డి) 160

**72.** ఒక కారు 12 లీటర్ల పెట్రోలుతో 69 కి.మీ. దూరం ప్రయాణించగలదు. అదే కారు 230 కి.మీ. దూరాన్ని ప్రయాణించాలంటే ఎన్ని లీటర్ల పెట్రోలు అవసరమవుతుంది?

ఎ) 20 బి) 30 సి) 40 డి) 50

**73.** ఒక బౌలర్ తను ఆడిన మ్యాచ్‌లన్నింటిలోనూ కలిపి 200 పరుగులు ఇచ్చాడు. తర్వాతి మ్యాచ్‌లో అతడు 52 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. దీంతో అతడి సరాసరి విలువ '1' పెరిగింది. అయితే అతడు సాధించిన నూతన సరాసరి విలువ ఎంత?

ఎ) 7 బి) 8 సి) 10 డి) 9

**74.** కొంత అసలుపై 10 శాతం వడ్డీరేటుతో 2 సంవత్సరాలకు అయ్యే సాధారణ వడ్డీ, చక్రవడ్డీల భేదం రూ. 631 అయితే అసలు ఎంత?

ఎ) రూ. 64,000 బి) రూ. 63,100 సి) రూ. 63,400 డి) రూ. 64,000

**75.** కొంత సొమ్ముపై రెండు సంవత్సరాల్లో అయ్యే చక్రవడ్డీ వరుసగా రూ. 225, రూ. 236.25 అయితే వడ్డీ రేటును కనుక్కోండి?

ఎ) 4% బి) 8% సి) 7% డి) 5%

**76.** ఒక వృత్త వ్యాసం 98 సెం.మీ. అయితే దాని వైశాల్యాన్ని కనుక్కోండి.

ఎ) 7500 బి) 7600 సి) 7546 డి) 7456

**77.** ఒక క్రమ వృత్తాకార శంకువు ఎత్తు 1.02 మీ., దాని భూ వ్యాసార్థం 28 సెం.మీ. అయితే దాని ఘనపరిమాణం ఎంత?

ఎ) 80,000 ఘ.సెం.మీ. బి) 83,776 ఘ.సెం.మీ.

సి) 83,700 ఘ.సెం.మీ. డి) 87,300 ఘ.సెం.మీ.

**78.** 'రెహ్మాతుల్లా కప్' ఏ క్రీడకు సంబంధించింది?

ఎ) బ్యాడ్మింటన్ బి) బాక్సింగ్ సి) క్రికెట్ డి) ఫుట్‌బాల్

**79.** 'ఎ సూటబుల్ బాయ్' గ్రంథ రచయిత ఎవరు?

1) గులు ఎజికెల్ బి) విక్రంసేథ్ సి) బిల్‌గేట్స్ డి) సల్మాన్ రష్దీ

**80.** ప్రవాస భారతీయుల దినోత్సవం

ఎ) జనవరి 9 బి) మార్చి 9 సి) ఏప్రిల్ 9 డి) మే 9

**81.** సూర్యుడిలో ఉండే వాయువు ఏది?

ఎ) ఆక్సిజన్ బి) కార్బన్ డై ఆక్సైడ్ సి) నైట్రోజన్ డి) హైడ్రోజన్

**82.** ఇంగ్లిష్‌వారు దక్షిణ భారతదేశంలో మొదటి పరిశ్రమను ఎక్కడ ఏర్పాటు చేశారు?

ఎ) కేరళ బి) చెన్నపట్నం సి) కాలికట్ డి) ఒరిస్సా

**83.** కిందివాటిలో పరోక్ష పన్ను కానిది ఏది?

ఎ) అమ్మకపు పన్ను బి) ఆస్తి పన్ను సి) టర్నోవర్ పన్ను డి) ఆదాయపు పన్ను

**84.** లోక్‌సభకు రాష్ట్రపతి ఎంతమంది ఆంగ్లో ఇండియన్లను నామినేట్ చేస్తాడు?

ఎ) 12 2) 13 3) 3 4) 2

**85.** పంచశీల ఒప్పందం ఏ సంవత్సరంలో జరిగింది?

ఎ) 1955 బి) 1954 సి) 1956 డి) 1953

**86.** పంచాయతీరాజ్ విధానాన్ని అమలుచేసిన తొలి రాష్ట్రం ఏది?

ఎ) పంజాబ్ బి) ఆంధ్రప్రదేశ్ సి) రాజస్థాన్ డి) కేరళ

**87.** కిందివాటిలో గులాబీల నగరం (పింక్ సిటీ) అని దేన్ని పిలుస్తారు?

ఎ) జైపూర్ బి) జోధ్‌పూర్ సి) నాగపూర్ డి) కాన్పూర్

**88.** భారతదేశంలో అతి చిన్న రైల్వే జోన్ ఏది?

ఎ) ఉత్తర రైల్వేజోన్ బి) ఈశాన్య సరిహద్దు రైల్వే జోన్

సి) దక్షిణ రైల్వేజోన్ డి) వాయవ్య రైల్వేజోన్

**89.** మదర్ థెరిస్సాకు నోబెల్ బహుమతి ఏ సంవత్సరంలో వచ్చింది?

ఎ) 1979 బి) 1980 సి) 1981 డి) 1982

**90.** ఏ విటమిన్ లోపం వల్ల రేచీకటి వస్తుంది?

ఎ) B బి) A సి) C డి) K

**91.** సూక్ష్మజీవుల గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని ఏమంటారు?

ఎ) మైక్రోబయాలజీ బి) సూక్ష్మజీవశాస్త్రం సి) ఎ, బి డి) ఏదీకాదు

**92.** మానవ శరీరంలో ఉండే క్రోమోజోమ్‌ల సంఖ్య?

ఎ) 46 బి) 36 సి) 30 డి) 40

**93.** మొదటి పంచవర్ష ప్రణాళిక ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?

ఎ) 1950 బి) 1951 సి) 1952 డి) 1953

**94.** మొదటి పానిపట్టు యుద్ధం ఎవరెవరి మధ్య జరిగింది?

ఎ) ఇబ్రహీంలోడి, బాబర్ బి) అక్బర్, ఇబ్రహీంలోడి

సి) బాబర్, పృథ్వీరాజ్ చౌహాన్ డి) అక్బర్, హేము

**95.** ఎర్రకోటను నిర్మించిందెవరు?

ఎ) అక్బర్ బి) జహంగీర్ సి) షాజహాన్ డి) బాబర్

**96.** 16 సంవత్సరాల కిందట తాన్యా కంటే ఆమె తాతగారు 8 రెట్లు పెద్ద. ఇప్పటి నుంచి 8 సంవత్సరాల తర్వాత ఆమె కంటే అతడు '3' రెట్లు పెద్ద అవుతాడు. అయితే 8 సంవత్సరాల కిందట తాన్యా, ఆమె తాతగారి వయసుల నిష్పత్తి ఎంత?

ఎ) 1 : 2 బి) 1 : 5 సి) 3 : 8 డి) 11 : 53

**97.** తండ్రి, కొడుకుల వయసు 7 : 3, వారి వయసుల లబ్ధం 756 అయితే 6 సంవత్సరాల తర్వాత వారి వయసుల నిష్పత్తి ఎంత?

ఎ) 5 : 2 బి) 2 : 1 సి) 11 : 7 డి) 13 : 9

**98.** అసలు ధరపై 20% డిస్కౌంట్‌తో పీటర్ ఒక వస్తువును కొన్నాడు. అతడు కొన్నధరపై 40% ఎక్కువ చేసి ఆ వస్తువును అమ్మాడు. అసలు ధర కంటే అమ్మినధర ఎంత శాతం ఎక్కువ?

ఎ) 7.5 బి) 8 సి) 10 డి) 12

**99.** 1954లో భారతరత్న పొందిన వ్యక్తి ఎవరు?

ఎ) సి. రాజగోపాలాచారి బి) సర్వేపల్లి రాధాకృష్ణన్

సి) సి.వి.రామన్ డి) పైవారందరూ

**100.** 2010లో కామన్వెల్త్ క్రీడలు ఏ దేశంలో జరిగాయి?

ఎ) దక్షిణాఫ్రికా బి) భారతదేశం సి) ఇంగ్లండ్ డి) ఇండోనేషియా

www.eenadupratibha.net

# జవాబులు

1-సి; 2-డి; 3-సి; 4-సి; 5-బి; 6-ఎ; 7-ఎ; 8-బి; 9-ఎ; 10-ఎ;11-సి; 12-సి; 13-ఎ; 14-ఎ; 15-ఎ; 16-సి; 17-సి; 18-ఎ; 19-ఎ; 20-సి; 21-సి; 22-బి; 23-ఎ; 24-ఎ; 25-సి; 26-సి; 27-సి; 28-డి; 29-సి; 30-బి; 31-డి; 32-సి; 33-సి; 34-బి; 35-బి; 36-బి; 37-డి; 38-ఎ; 39-బి; 40-డి; 41-సి; 42-డి; 43-ఎ; 44-బి; 45-ఎ; 46-సి; 47-డి; 48-సి; 49-సి; 50-ఎ; 51-బి; 52-ఎ; 53-డి; 54-బి; 55-బి; 56-డి; 57-ఎ; 58-బి; 59-డి; 60-బి; 61-సి; 62-సి; 63-డి; 64-ఎ; 65-డి; 66-సి; 67-బి; 68-ఎ; 69-సి; 70-ఎ; 71-బి; 72-సి; 73-డి; 74-బి; 75-డి; 76-సి; 77-బి; 78-ఎ; 79-బి; 80-ఎ; 81-డి; 82-బి; 83-బి; 84-డి; 85-బి; 86-సి; 87-ఎ; 88-బి; 89-ఎ; 90-బి; 91-సి; 92-ఎ; 93-బి; 94-ఎ; 95-సి; 96-డి; 97-బి; 98-డి; 99-డి; 100-బి.

**ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని హైదరాబాద్‌లోని శతాబ్ది శిక్షణ సంస్థ నిపుణుల బృందం రూపొందించింది.**

www.eenadupratibha.net
www.eenadupratibha.net